ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 31-10-2025 సంపుటి : 1 సంచిక :134 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## బెంగళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ..

# జగన్ ఫేక్ ప్రచారాలు

- విపత్తుల సమయంలో మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు సాయం చేస్తారు..
- వైకాపా అధ్యక్షుడు జగన్ మాత్రం ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విష రాజకీయాలు చేస్తున్నారు
- జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది
- అక్కడ ఉన్నవారికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నాం..
- వదంతులు నమ్మొద్దు.. ఇది ప్రజల ప్రభుత్వం : మంత్రి నారా లోకేశ్

**అమరావతి :** విపత్తుల సమయంలో మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు సాయం చేస్తారని.. వైకాపా అధ్యక్షుడు జగన్ మాత్రం ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విష రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బెంగళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ దొంగ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "కాకినాడ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అక్కడ ఉన్నవారికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నాం. వదంతులు నమ్మొద్దు.. ఇది ప్రజల ప్రభుత్వం. అత్యవసర సాయానికి టోల్‌ఫ్రీ నంబర్ 18004250101 ఏర్పాటు చేశాం" అని లోకేశ్ పేర్కొన్నారు.




శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన

## కొండ చరియలు

వాహనాల రాకపోకలు బంద్

మొంథా తుపాను ప్రభావంతో నల్లమల ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి

పోలీసులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు..



చంద్రబాబు ఏరియల్ సర్వే..

'మొంథా'.. తీవ్ర..'తుపాన్'గా..

## మారింది..!!

వేలల్లో పంట నష్టం..

1700 కి.మీ మేర దెబ్బతిన్న రోడ్లు..

- నల్గొండలో తుఫాను బీభత్సం...
- విజయవాడలో మొంథా తుఫాను ప్రభావం...
- ఈదురు గాలులకు పలుచోట్ల కూలిన చెట్లు...
- పలు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా ధ్వంసం...
- ఏపీ సర్కార్ సహాయక చర్యలపై దృష్టి సారిస్తోంది

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్రతుపాన్‌గా మారింది. గడిచిన గంటలో 15 కి.మీ వేగంతో కదిలిన తుపాన్.. ప్రస్తుతం మచిలీపట్నంకి 70 కిలోమీటర్లు, కాకినాడకి 150 కిలోమీటర్లు, విశాఖపట్నంకి 250 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తీరందాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిమీ వేగంతో..

**హుస్సేన్ సాగర్‌కు భారీ వరద నీరు...** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హుస్సేన్ సాగర్‌కు వరద పెరిగింది. సాగర్ FTLకు చేరువలో వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు. ప్రస్తుత

..2వ పేజీలో

## మోదీ అంటే చాలా గౌరవం.. అతి త్వరలో...

# ట్రేడ్ డీల్..!!

భారత్‌తో అతి త్వరలోనే వాణిజ్య ఒప్పందం జరగనున్నట్లు ట్రంప్ వెల్లడి

- భారత్-అమెరికా మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతోన్న వాణిజ్య
- చర్చలు త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి
- ఈ డీల్‌తో భారత్‌పై ట్రంప్ టారిఫ్‌లు భారీగా దిగి రానున్నట్లు తెలుస్తోంది
- ప్రస్తుతం 50శాతం ఉన్న టారిఫ్‌లు.. 15-16 శాతానికి తగ్గే అవకాశం

భారత ప్రధాని నరేంద్రమోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశంసలు కురిపించారు. మోదీ అంటే తనకు చాలా గౌరవమని అన్నారు. భారత్‌తో అతి త్వరలోనే వాణిజ్య ఒప్పందం జరగనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ట్రంప్.. ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ (అపెక్) సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాల గురించి ప్రస్తావించారు. భారత్-పాక్ ఉద్రిక్తతలను గుర్తుచేస్తూ అణ్వాయుధ సామర్థ్యం ఉన్న రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తాను ఆపానంటూ మరోసారి చెప్పారు. ఆ ఉద్రిక్తతల సమయంలో టారిఫ్‌లతో బెదిరించానంటూనే మోదీపై ప్రశంసలు కురిపించడం గమనార్హం. "భారత ప్రధాని నరేంద్రమోదీ అంటే నాకు చాలా గౌరవం. ఆయన మంచి వ్యక్తి. ఆయన లాంటి తండ్రి ఉండాలని చాలామంది కోరుకుంటారు. అయితే ఆయన సంక్లిష్టమైన వ్యక్తి. బలమైన నేత. పాక్‌తో యుద్ధం కొనసాగిస్తామని అన్నారు. అలా జరిగితే భారత్‌పై టారిఫ్‌లు భారీగా పెంచుతానని హెచ్చరించా. అటు పాక్‌ను కూడా బెదిరించా. దీంతో వారు యుద్ధాన్ని ఆపారు" అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌తో అతిత్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరనున్నట్లు వెల్లడించారు. భారత్-అమెరికా మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతోన్న వాణిజ్య చర్చలు త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌తో భారత్‌పై ట్రంప్ టారిఫ్‌లు భారీగా దిగి రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 50శాతం ఉన్న టారిఫ్‌లు.. 15-



16 శాతానికి తగ్గే అవకాశం ఉందని ఇటీవల పలు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో..

## ఉచితంగా నిత్యావసరాలు..

జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం, ప్రభావిత కుటుంబాలు, మత్స్యకారులకు వీటిని ఉచితంగా పంపిణీ



**అమరావతి:** మొంథా తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరకుల పంపిణీకి ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభావిత కుటుంబాలు, మత్స్యకారులకు వీటిని ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రతి కుటుంబానికి

..2వ పేజీలో


## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని...

# నివారించగలిగాం..!!

తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలి

కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం

- తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు
- సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం
- సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం
- కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు
- మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం
- మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి
- ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి
- వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి
- ఎస్డీఆర్‌ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు
- చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు
- మున్సిపాలిటీల్లో డ్రైయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం
- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు.

**అమరావతి :** తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరిత గతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. "సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రైయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ

..2వ పేజీలో

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ..

# చర్యలు చేపట్టాలి

మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలి

- తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు
- మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి
- తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి
- పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు
- వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి
- ప్రకాశం, నెల్లూరు గుండ్లకమ్మ జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి :** మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభా



లను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై

..2వ పేజీలో

# 'మొంథా'.. తీవ్ర..'తుపాన్'గా.. మారింది..!!

(మొదటిపేజీ తరువాయి) నీటిమట్టం 513.40 మీటర్లు. ఇన్ ఫ్లో 2000 క్యూసెక్కులు.. అవుట్ ఫ్లో 250 క్యూసెక్కులు వస్తోంది. అధికారులు హుస్సేన్ సాగర్ నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కవాడిగూడ, అశోక్ నగర్, గాంధీనగర్, సబర్మతి నగర్.. అరవింద్ నగర్ కాలనీలలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లకు వరద ప్రవాహం పెరుగుతోంది. భారీ వర్షాల కారణంగాహైదరాబాద్ జంట జలాశయాలు నిండు కుండలా తలపిస్తున్నాయి.

**నల్గొండలో తుఫాను బీభత్సం...** నల్గొండ జిల్లా కొమ్మేపల్లిలో వరద బీభత్సం సృష్టిస్తోంది. %బా% గురుకుల పాఠశాల చుట్టూ వర్షపు నీరు చేరింది. దీంతో అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాలో తుఫాను ప్రభావం భారీగా ఉంది. ఇక్కడ ఓ కారు చిక్కుకోవడంతో అందులో ఉన్న వ్యక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులు సైతం చెరువులను తలపిస్తున్నాయి.

**చంద్రబాబు ఏరియల్ సర్వే...** మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనకు ఏపీ సీఎం చంద్రబాబు వెళ్లారు. హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలిస్తున్నారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో ముంపునకు గురైన ప్రాంతాల పరిశీలనకు వెళ్లారు. ఏరియల్ వ్యూ అనంతరం కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో సీఎం పర్యటించనున్నారు. రోడ్డుమార్గంలో ప్రయాణించి వర్షాలకు నీట మునిగిన పంటపొలాలను పరిశీలించనున్నారు.

**విజయవాడలో మొంథా తుఫాను ప్రభావం...** ఈదురు గాలులకు పలుచోట్ల కూలిన చెట్లు... చిట్టినగర్ సొరంగం



రోడ్డులో కూలిన 50ఏళ్ల చరిత్ర గల చెట్టు... పలు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా ధ్వంసం... న్యూ రాజరాజేశ్వరి పేటలోనూ కూలిన చెట్లు... విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది... భవానిపురంలో పలు రహదారులపై నిలిచిన వర్షం నీరు.. వర్షపు నీటిని మోటార్ల ద్వారా తోడుతున్న మున్సిపల్ సిబ్బంది.. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో దుర్గగుడి ఘాట్ రోడ్డు తాత్కాలికంగా మూసివేత...

తుఫానుతో.. సంచార రైతు బజార్లు ఏర్పాటు చేసి పలు సెంటర్లలో కూరగాయలు అమ్ముతున్న మార్కెటింగ్ శాఖ

**తీరప్రాంతాలను తుఫాన్...** మొంథా తీవ్ర తుఫాన్? ధాటికి ఏపీలోని విశాఖ నుంచి తిరుపతి వరకు భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీరప్రాంతాలను తుఫాన్ వణికిస్తుంది. కోనసీమ జిల్లాల్లో పెనుగాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ చెట్లు, కరెంటు స్తంభాలు నేలకూలుతున్నాయి. తుఫాన్ ధాటికి గాలుల తీవ్రత పెరిగింది.

**తీరం దాటింది...** మొంథా తీవ్ర తుఫాన్ నరసాపురం సమీపంలో తీరం దాటింది. సముద్రం అల్లకల్లోలంగా మారి తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. తుఫాన్ ప్రభావంతో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి.

**వేల ఎకరాల్లో పంట నష్టం...** కోనసీమ జిల్లాలో వేల ఎకరాల్లో పంట నష్టం... ఈదురు గాలుల ప్రభావంతో నేలకొరికిన అరటి, వరి చేలు... మరికొన్ని చోట్ల వాణిజ్య పంటల్ని ముంచెత్తిన నీరు... క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళుతున్న మంత్రి అచ్చెన్నాయుడు... ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్న వ్యవసాయ మంత్రి.. ఇవాళ సీఎం చంద్రబాబు అమలాపురం వెళ్లే అవకాశం... తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సీఎం సమీక్ష...

**సహాయక చర్యలపై ప్రభుత్వం దృష్టి...** ఈ మొంథా తుఫాను నేపథ్యంలో ఏపీ సర్కార్ సహాయక చర్యలపై దృష్టి సారిస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పవన్ కలెక్టర్లకు సూచించారు. అలాగే వాతావరణం అనుకూలించినట్లయితే సీఎం చంద్రబాబు అమలాపురానికి వెళ్లనున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నారు.

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం..!!

(మొదటిపేజీ తరువాయి) మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై



నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది." అని చంద్రబాబు తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి) దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉచితంగా నిత్యావసరాలు..

(మొదటిపేజీ తరువాయి) బియ్యం 25 కిలోలు (మత్స్యకారులకు 50 కిలోలు), కందిపప్పు కిలో, నూనె ఒక లీటర్, ఉల్లిపాయలు కిలో, బంగాళాదుంపలు కిలో, చక్కెర కిలో పంపిణీకి ఆదేశాలిచ్చారు. బియ్యం, కందిపప్పు, నూనె, చక్కెర సరఫరా చర్యలు వెంటనే ప్రారంభించాలని సివిల్ సప్లైస్ కమిషనర్‌ను ఆదేశించారు. ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయల సరఫరా బాధ్యతలను మార్కెటింగ్ కమిషనర్‌కు అప్పగించారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన కొండ చరియలు..

### వాహనాల రాకపోకలు బంద్

**మొంథా తుపాను ప్రభావంతో నల్లమల ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి**

**పోలీసులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు..**

**డోర్నాల:** మొంథా తుపాను ప్రభావంతో నల్లమల ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీశైలం ఘాట్ రోడ్డులో కొండ చరియలు విరిగి రహదారిపై పడ్డాయి. దీంతో పోలీసులు ఆ





మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. పెద్ద డోర్నాలలోని అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను శ్రీశైలం వైపునకు వెళ్లకుండా నిలిపివేశారు. వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై పడిన రాళ్లను పొక్లెయిన్‌తో తొలగిస్తున్నారు.

## తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**మొంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తుంది. ఇప్పటికే ఏపీపై తీవ్ర ప్రభావాన్ని చూపిన తుఫాన్.. ఇప్పుడు తెలంగాణపై కూడా పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంపై మొంథా తుఫాన్ ప్రభావం ఎలా ఉంది. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై అధికారులను ఆరా తీశారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రస్తుతం వరి కోతల సమయం కావడం.. పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.**

తెలంగాణపై మొంథా తుఫాన్ ప్రభావం, ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మొంథా తుఫాన్ ప్రభావంపై అధికారులను ఆరా తీశారు. తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. వరి కోతల సమయం కావడం.. పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే



అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని.. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## మరోసారి పోలీసులను ఆశ్రయించిన చిరంజీవి..

# అతనిపై ఫిర్యాదు..

**ఇటీవల మెగాస్టార్ చిరంజీవి డీప్ ఫేక్ ఫొటోలు, వీడియోలపై పోలీసులను ఆశ్రయించారు. కొందరు తన ఫోటోలను మార్ఫింగ్ చేసి పలు వెబ్ సైట్ లలో వైరల్ చేస్తున్నారని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఇదే విషయమై కోర్టును కూడా ఆశ్రయించారు.**

మెగాస్టార్ చిరంజీవి మరోసారి పోలీసులను ఆశ్రయించారు. బుధవారం (అక్టోబర్ 29) సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మరో ఫిర్యాదు చేశారు మెగాస్టార్. గత కొంత కాలంగా సోషల్ మీడియాలో తనపై అభ్యంతకర పోస్టులు పెట్టి తిడుతున్న కొన్ని ట్విట్టర్ (ఎక్స్) హ్యాండిల్ ప్రొఫైల్స్‌పై చిరంజీవి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇటీవల సిటీ సివిల్ కోర్టు తీర్పు ఇచ్చినప్పటినుంచి వీరు మరింత వల్గర్ గా కామెంట్స్ చేస్తున్నారని చిరంజీవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ముఖ్యంగా దయా చౌదరి అనే వ్యక్తి తనను టార్గెట్ చేస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నాడని,



అతనిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. మెగాస్టార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. కాగా చాలా మంది సెలబ్రిటీల్లాగే మెగాస్టార్ చిరంజీవి కూడా డీప్ ఫేక్ బారిన పడ్డారు. ఆయన మార్ఫింగ్ ఫొటో లు, వీడియోలు కొన్ని వెబ్ సైట్లలో కనిపించాయి. దీనిపై చిరంజీవి సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే కోర్టును సైతం



ఆశ్రయించారు. దీనిపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మెగాస్టార్ కు అనుకూలంగా తీర్పునిచ్చింది. చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫోటోలు, వాయిస్‌ను ఎవరూ ఉపయోగించకూడదని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. అయితే ఇప్పుడు మరోసారి చిరంజీవి పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు చిరంజీవి. మన శంకర్ వరప్రసాద్ గారు పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో నయన తార హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో... 127 రైళ్లు రద్దు..

**భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే అలర్టయ్యింది.. మొంథా తుపాను, వర్షాల కారణంగా పలు రైళ్లను రద్దు చేసింది. 127 రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది.. మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది..**

మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తుఫాను తీరం దాటినప్పటికీ.. ప్రభావం మాత్రం ఇంకా కనిపిస్తూనే ఉంది.. భారీ వర్షాలు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.. ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు.. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో




సౌత్ సెంట్రల్ రైల్వే అలర్టయ్యింది.. మొంథా తుపాను, వర్షాల కారణంగా పలు రైళ్లను రద్దు చేసింది. 127 రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది.. మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది.. ఫలక్‌నుమా, ఈస్ట్ కోస్ట్, గోదావరి, విశాఖ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. కాగా.. వర్షాల కారణంగా పలు రైల్వేస్టేషన్లలో ఎక్కడికక్కడే రైళ్లు నిలిచిపోయాయి. డోర్నకల్ రైల్వే స్టేషన్ లో భారీగా వరదనీరు చేరింది.. కాగా.. భారీ వర్షాలు వరదలతో.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, డోర్నకల్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ఏపీలోని కృష్ణా జిల్లా కొండపల్లిలో సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. ఏపీలోని పలు స్టేషన్లలో భారీ సంఖ్యలో గూడ్స్ రైళ్లు నిలిచిపోయాయి. కాగా.. వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని.. రైల్వే అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు.

## విద్యార్థుల భవిత మార్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం..

**తెలంగాణ విద్యా రంగంలో మరో విప్లవాత్మక అడుగు పడింది సర్కారు బడుల బోధన ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా టీచర్లకు 'గ్లోబల్ లెర్నింగ్ టూర్' ప్రొగ్రాంకు ప్రభుత్వం స్వీకారం చుట్టింది. ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సింగపూర్, ఫిన్లాండ్, జపాన్, వియత్నాం దేశాలకు పంపనున్నారు.**

తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు సర్కారు కృషి చేస్తోంది. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం.. బోధనలోనూ రాజీ పడేది లేదంటోంది. విద్యా బోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు ప్రవేశపెట్టేందుకు మరో అడుగు వేసింది. సర్కారు బడి టీచర్లను, విద్యాశాఖ అధికారులను విదేశాలకు పంపించాలని నిర్ణయించింది. 'గ్లోబల్ లెర్నింగ్ టూర్'



పేరిట సుమారు 160 మందిని సింగపూర్, ఫిన్లాండ్, వియత్నాం, జపాన్ వంటి దేశాలకు ప్రభుత్వం పంపనుంది. టీచింగ్‌లో ఐదేళ్లకు తగ్గకుండా ఎక్స్ పీరియన్స్ ఉండి పాస్ పోర్టు ఉన్న టీచర్స్‌ను ఫారెన్ పంపనున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా, అదనపు కలెక్టర్, డీఈవో, జిల్లా స్థాయి సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్న కమిటీ జిల్లాకు ముగ్గురు చొప్పున ఉత్తమ టీచర్ల పేర్లను ఎంపిక చేయనుంది. ఇందుకుగానూ మూడేళ్లలో వారి పనితీరు పరిశీలిస్తారు. పిల్లల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో వారు తీసుకున్న చొరవ, బడి బాట పట్టేలా చేసిన కృషి, అవార్డులు, వినూత్న బోధన పద్ధతుల అవలంబించడం వంటి వాటి ఆధారంగా ఎంపిక చేస్తారు. జపాన్ విద్యా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. అంతేకాదు మిగతా దేశాల్లోని స్కూళ్లలో వినూత్న బోధనా పద్ధతులు, అకడమిక్ క్యాలెండర్ రూపకల్పన, టీచర్ల పనితీరు, టెక్నాలజీని ఎలా ఉపయోగిస్తున్నారనే విషయాలను మన రాష్ట్ర ఉపాధ్యాయులు తెలుసుకోనున్నారు. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వ టీచర్స్‌ను విదేశాలకు స్టడీ టూర్‌కు వెళ్లడం సర్కారు బడుల టీచింగ్ క్వాలిటీ పెంచడానికి ఉపయోగపడుతుందని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని.. వారి విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# తుఫాన్ పునరావస కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి..

- ముఖ్యమంత్రి ముందుచూపుతోనే తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగాం
- పునరావాస కేంద్రాలలో అందుతున్న సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ..
- లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసిన అధికారులు...
- తుఫాన్ సహాయ చర్యలు బాగా నిర్వహించిన అధికారులను కూటమి పార్టీ నేతలను అభినందించిన ఎమ్మెల్యే

**కందుకూరు : గాయత్రి వార్తలు**
మెంథా తుపాన్ కారణంగా కందుకూరు పట్టణంలోని టి ఆర్ ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ మరియు ఉలవపాడు మండలంలోని మన్నేటికోట, కరేడు, చాకిచెర్ల పంచాయతీలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఈరోజు పర్యటించారు..ప్రభుత్వపరంగా కల్పించాల్సిన సౌకర్యాలు అధికారులు కల్పిస్తున్నారా లేదో అని వారిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, అవసరమైన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ అవసరం వచ్చిన తక్షణం స్పందించే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.. ముఖ్యంగా ఎలక్ట్రికల్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ లేని ప్రాంతాలలో తిరిగి విద్యుత్ పునరుద్ధరణకు తక్షణం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలియజేశారు.. ప్రజలందరూ పూర్తిగా వర్షాభావం తమ ప్రాంతాల్లో తగ్గిన తర్వాత మాత్రమే తిరిగి తమ సొంత ఇళ్లకు వెళ్లాలని అప్పటివరకు ప్రభుత్వం వారు పునరావాస కేంద్రాలలో అన్ని సదుపాయాలను కల్పిస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు..
ముందుగా మన్నేటికోట ఎస్టీ కాలనీ మరియు ఉలవపాడు మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ వెనుక వైపు గల ఎస్టీ కుటుంబాల వారు చిన్నపాటి వర్షాలకే ఇళ్లు నీట మునుగుతున్నాయని, గత



పాలకుల నిర్లక్ష్యం వల్ల వారికి సొంత ఇల్లు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని, ఇప్పుడు మాత్రం వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు మంచి అనువైన ప్రదేశాన్ని చూడాలని ఎమ్మెల్యేఅధికారులు ఆదేశించారు.రాష్ట్రంలో అనుభవజ్ఞులైన వారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటే పరిపాలన ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు తెలిసిందని, ముందుగానే తుఫాను తీవ్రతను అంచనా వేసి రాష్ట్ర సచివాలయంలో రియల్ టైమ్ మానిటరింగ్ గవర్నెన్స్ ద్వారా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తుఫాను వల్ల జరిగే నష్టాన్ని పూర్తిస్థాయిలో తగ్గించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని, అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అధికారులకు సూచనలు చేస్తూ, వారికి పునరావాస కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు కందుకూరు నియోజకవర్గంలో తుఫాన్ నేపథ్యంలో అధికారులు పార్టీ నేతలు అందరూ బాగా పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు..
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు విద్యుత్ అధికారులు, రెవిన్యూ అధికారులు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తుఫాన్ కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్







**కనిగిరి :గాయత్రి వార్తలు**
మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి కురిసిన వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కందుకూరు రోడ్డు, పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, పాతూరు, శివాలయం, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి గారు మాట్లడుతూ వర్షం వలన మురుగు నీరు రోడ్లపై నీరు రాకుండా గ్యాంగ్ వర్క్ ద్వారా పనులు చేపట్టి కాలువలను శుభ్రం చేయించామన్నారు. పారిశుధ్య, విధ్యుత్, నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు. తుఫాన్ బాధితుల కోసం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

# వీరేపల్లి ఎస్టి కాలనీ రోడ్డు కోతకు గురికావడంతో సహాయక చర్యలు చేసిన పోలీసులను

- కందుకూరు పోలీసులను అభినందిన జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల


**కందుకూరు :గాయత్రి వార్తలు**
తుఫాన్ కారణంగా, 28 న రాత్రి, వీరేపల్లి చెరువు నిండిపోయి, పొంగి పొర్లుతూ వీరేపల్లి ఎస్టి కాలనీకి వెళుటకు ఉన్న ఏకైక రహదారి కోతకు గురికావడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరేపల్లి ఎస్టీ కాలనీ ప్రాంతంలో భారీ వర్షాలు కారణంగా చెరువు నీరు పొంగి పొర్లి, కాలనీకి ఉన్న ఏకైక రోడ్డు మార్గం నాలుగడుగుల ఎత్తు వరకు నీటిలో మునిగిపోయింది.ఈ అత్యవసర పరిస్థితిలో, విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు, సిబ్బంది త్వరితగతిన స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని నిరంతరం ప్రవహిస్తున్న నీటిని పక్కదారి మళ్లించే ప్రక్రియను ప్రారంభించారు.రోడ్డుపై నాలుగు అడుగులు ఎత్తు మేర నీరు ప్రవహించడంతో, కాలనీ ప్రవేశ మార్గాన్ని పోలీసులు త్వరితగత చర్యలతో పునరుద్ధరించడం జరిగింది.పోలీసులు రాత్రంతా ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతూ, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం మరియు ప్రజల భద్రతను నిర్ధారించడంలో తమ విధులు నిర్వర్తించారు. వారి ఈ నిరంతర ప్రయత్నాల ఫలితంగా, ఉదయం నాటికి కాలనీ ప్రవేశ మార్గం నీటి బారినుండి విముక్తి అయ్యింది. కాలనీ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ రోజువారీ ప్రయాణాలను కొనసాగించగలుగుతున్నారు.పోలీసులు



ప్రజల సురక్షితమైన జీవనానికి మరియు సమస్యల పరిష్కారంలో త్వరితగతిన సహాయపడి తమ నిబద్ధతను నిరూపించుకున్నారు.వెంటనే ప్రోక్లైన్ ద్వారా నీటిని తొలగించి, రోడ్డు మీద వెళ్ళేలా చేసిన పోలీసు, రెవిన్యూ అధికారులు మరియు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు డీఎస్పీ సుబ్రహ్మణ్యం, కందుకూరు సీఐ ఎస్.కె .అన్వర్ బాషా, ఉలవపాడు ఎస్సై అంకమ్మ ఉన్నారు.

# ముస్లిం యువత చేతుల్లో టెక్నాలజీ దీపం యువతలో ఆవిష్కరణల జ్యోతి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 30, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**



గతంలో విద్యకు దూరంగా ఉండి నిర్దేశం లేకుండా తిరిగిన ముస్లిం యువత ఇప్పుడు కొత్త మార్గంలో అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా విశాఖపట్నంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కావడం, ఈ తరుణంలో యువతలో సాంకేతికతపై ఆశలు చిగురించడానికి దోహదం చేసింది. సాఫ్ట్వేర్ రంగంపై ఆసక్తి పెంపొందిన శ్రీకాళహస్తి యువత, స్వయంగా ఒక సాఫ్ట్వేర్ వెబ్సైట్ మరియు యాప్ రూపొందించి, ఈరోజు స్థానిక శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆ యాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ "యువత సమయాన్ని వృథా చేయకుండా కొత్త ఆవిష్కరణలకు దారి తీసే పనులు చేయాలి. ఎవరికైనా సహాయం అవసరమైతే నేను ముందుండి చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అని హామీ ఇచ్చారు.ముస్లిం యువత చూపు ఇప్పుడు చదువుతో, సాంకేతికతతో, అభివృద్ధితో ముడిపడి ఉందని ఆయన ప్రశంసించారు. సమాజ మార్పుకు సాంకేతికతే బలం అన్న భావనతో యువత చూపిస్తున్న ఈ ఉత్సాహం శ్రీకాళహస్తి భవిష్యత్తుకు కొత్త వెలుగును తెచ్చేలా కనిపిస్తోంది

# తుఫాన్ కారణంగా సహాయక చర్యలు ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి







**పొన్నలూరు : గాయత్రి వార్తలు**
తుఫాన్ కారణంగా మండలంలోని పొన్నలూరు చెరువు నాగిరెడ్డిపాలెం గొరిసెల ఏరు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ సువార్త భద్రత చర్యల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వాగు ప్రవాహాలు ఎక్కువగా ఉండటం వలన కందుకూరుకు వెళ్లే వాహనాలు నిలిపివేయాలని ఆయన అధికారులను ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ప్రజలను ఎవరిని కూడా ఏరు దాటనియోగకుండా తగు సూచనలు తీసుకోవడం జరిగింది. వాగును సందర్శించిన వారిలో తాసిల్దార్ పుల్లారావు, మండల అభివృద్ధి అధికారి సుజాత, ఇరిగేషన్ ఏఈ రవికుమార్, ఆర్ అండ్ బి ఏ. ఈ మాధవరావు, ఎం ఏ ఓ రాము, ఎస్సై అనుక్, సర్పంచ్ కొప్రపాటి మమత, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబయ్య, పొన్నలూరు చెరువు ప్రెసిడెంట్ మండల ప్రసాదు, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, కంటు గోపి, సురేష్, పల్లపోతు రమేష్, పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు కార్యకర్తలు ఉన్నారు
5

# రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ

**కందుకూరు : గాయత్రి వార్తలు**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో. కందుకూరు పట్టణం లోని 26వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 26వ వార్డ్ అధ్యక్షులుగా వడ్లమాని శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యారమాల నాగభూషణం, తల్లపనేని గోపి,షేక్ రహీం, కానాల శివప్రసాద్, తన్నీరు కుమార్,తన్నీరు ధరణి,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు,కుంచాల పృథ్వీ,గుర్రం రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మంతా తుఫాన్ ప్రభావిత పోలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్






**మర్రిపూడి : గాయత్రి వార్తలు**

మంతా తుఫాన్ వలన మన మండలం లో 340 హెక్టర్ల సజ్జ పంట వివిధ దశాలల్లో నష్టం వాటిల్లినది అని ప్రాథమిక అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదికను సమర్పించటం జరిగినది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ముంపునకు గురైన కంది పొలాల్లో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మురుగు నీటిని తొలగించాలి.ఇనుము ధాతు లోప సవరణకు అన్నభేది 50 గ్రా. ం నిమ్మ ఉప్పు 5 గ్రా. ం 100–150 గ్రా. యూరియా 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. 1 శాతం 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలి ఎండు తెగులు కనిపిస్తే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళలో పోయాలి.వెర్రి తెగులు (స్టెరిలిటి మొజాయిక్)లి ఈ తెగులును వ్యాప్తి చేసే ఎసిరియా కజానీ అనే ఇరియోఫిడ్ నల్లి (మైట్స్) నివారణ ఒక్కటే మార్గం.

ముందస్తు చర్యగా వేపనూనెను (10000 పి.పి.యమ్ - 2 మి.లీ. / 5000 పి.పి.యమ్ - 3మి.లీ / 1500 పి.పి.యమ్–5మి.లీ) ప్రతి 15 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలి.పైరు 30 నుండి 40 రోజుల వయస్సు వరకు లీటరు నీటికి 3 గ్రాముల నీటిలో కరిగే గంధకం కలిపి పిచికారీ చేయాలి.

60 నుండి 70 రోజుల వయస్సు పైరుకు ప్రాపర్ గైట్ 2మి.లీ లేక ఫెనాజాక్విన్ 1.5 మి.లీ. లేక ఫెన్ పైరాక్సిమేట్ 1.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

# తుఫాను బాధిత ప్రాంతాలను పరిశీలించిన శ్రీకాళహస్తి ఎమ్మార్వో



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

మోంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగో వార్డ్ నందు గల ఏనుగులగుంట ప్రాంతం ముంపుకు గురవడంతో అనేక కుటుంబాలు వారు నివాసం ఉంటున్న ఇళ్లను కోల్పోవడం జరిగింది. ఈ ప్రాంతాన్ని స్థానిక ఎమ్మార్వో గురువారం సందర్శించారు.ఈ సందర్భాగా భాగంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఎండ్లను కోల్పోయినటువంటి బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మార్వో భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ ఇంచార్జ్ ఉలస రామ్మూర్తి, నాలుగో వార్డ్ బూత్ ఇంచార్జ ఉలస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# తుఫాను వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

- ట్రాక్టర్ పై వెళ్లి వరద బాధితులు పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- గత ప్రభుత్వ తప్పుదు నిర్ణయాల వలన జగనన్న కాలనీలో ప్రజలకు ఈ దుస్థితి
- ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వటం సరికాదని ఖండించాను..

**కందుకూరు : గాయత్రి వార్తలు**

పట్టణంలోని మహాదేవపురం వద్ద గల జగనన్న కాలనీలో మెంథా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కాలనీ వెళ్ళ రోడ్డుపై నీరు ఎక్కువగా ప్రవహిస్తునందువలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలుసుకుని అక్కడకు ట్రాక్టర్ల పై అధికారులు మరియు టిడిపి నాయకులు కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి వరద బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వరద బాధితుల సహాయం చేయడానికి ఎంత మొత్తం లోనైనా నిధులు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను తుఫాన్ పునరావాస కేంద్రాలకు చేర్చి వారికి మూడు పూటలా భోజనం, ఏర్పాటు చేశామని తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవంతో



అధికారులను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ గవర్నెన్స్ ద్వారా ఆదేశాలిస్తూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎక్కువ మొత్తంలో నష్టం జరగకుండా చూసుకున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే నేడు జగనన్న కాలనీ ప్రజలకు ఈ పరిస్థితులు ఎదురయ్యాయని, ఇది పట్టణంలోని అతి లోతట్టు ప్రాంతమని తెలిసికూడా ఇక్కడ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారిని నేడు వరదల్లో ముంచేస్తుంది గత ప్రభుత్వమేనని, ఆనాడు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడే ఈ కాలనీ అనేకసార్లు సందర్శించి ఇక్కడ ప్రజలకు పట్టాలు ఇవ్వటం అనాలోచిత నిర్ణయం అని తెలిపానని, కానీ నాటి వైసిపి నాయకులు తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే ఈ జగనన్న కాలనీ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, తహసిల్దార్ లావణ్య పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మరియు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# వర్ష ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి అండ.. శాసనసభ్యులు ఉగ్ర













- కనిగిరి నియోజకవర్గం లో పర్యటించిన ఎమ్మెల్యే ఉగ్ర శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి : గాయత్రి వార్తలు**

తుఫాన్ ప్రభావంతో ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయి. వర్షాల ధాటికి నియోజకవర్గంలోని వాగులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోయి పొంగిపొయినాయి. కనిగిరి మండలంలోని నేలటూరి గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి అలుగు రోడ్డుపై పారడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గొల్లపల్లి రిజర్వాయర్ ను పరిశీలించి, అలుగు ఉదృతి తగ్గేవరకు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా పునుగోడు చెరువు, తాళ్లూరు, గుడిపాడు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి... ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను పరిశీలించి, వాహనదారులు వాగును దాటకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హనుమంతునిపాడు మండలం దాసరిపల్లిలో ఎర్ర వాగు ఉధృతిని పరిశీలించి, స్వయంగా జెసిబి యంత్రాలతో చేపడుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. వర్ష ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ముందస్తు అప్రమత్తతో సీఎం చంద్రబాబు తుఫాన్ దాటికి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారన్నారు. తుఫాను సహాయక చర్యలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత వాగులు, చెరువులకు నీరు చేరడం శుభ పరిణామం అని అన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల పక్కన నిలిచిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**గాయత్రి వార్తలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మంగళవారం అబ్బాభట్లపల్లి అరుంధతి వాడా, ముళ్లపూడి ఎస్టీ కాలనీ, పోలి ఎస్టీ కాలనీలలో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా పంట నష్టం చవిచూసిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కాలుషిత నీరు తాగడం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ముళ్లపూడి ఎస్టీ కాలనీ జల దిగ్బంధనంలో చిక్కుకుందని, అక్కడి ప్రజలకు నిత్యావసర సరుకులు పంపించాలని డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని విద్యుత్ శాఖను కోరారు.ఈ పర్యటనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తి హేమభూషణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి, వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

